కథానిక

దారిద్ర్యం

శ్రీ కె. రామారావు

సత్యమ్మ నులక మంచంమీద పడుకుని ఆపసోపాలు పడుతోంది. పిల్లలిద్దరు పదిగజాల దూరంలో ఆడుకుంటున్నారు. పశేళ్ళ ఆడపిల్ల పాచి ఊడుస్తోంది "ఒరేయ్ నారాయణా! ఇట్రారా! ఎప్పుడూ ఆటలేనేమిట్రా! కానిన్ని మంచినీళ్లు తెచ్చిపెట్టరా!" అంటోంది సత్యమ్మ. పిల్లలెవరూ వినిపించుకున్నట్టు కన్పించలేదు. "ఒరే నారాయణా! ఇట్రారా! నిన్నేరా! బాబు గా! మంచినీళ్ళు తెచ్చిపెట్టరా! గొంతుక ఎండిపోతోంది. ఒరే, పిల్లల్లారా! మిమ్మల్నేరా! వినిపించుకోరేమిట్రా! గొంతుక ఎండి చచ్చినా ఇంతే నేమిట్రా!" పాచి ఊడుస్తున్న పిల్ల ఒక్కసారి కన్నెత్తి చూచింది. మళ్ళీ తలవంచుకుని ఊడవసాగింది.

"నిన్నుగాదట్రా నా యనమ్మ పిల్చేది వెళ్ళవేరా!" అంది.

"నాదోలి నీ కెందుకు పో!" అన్నాడు నారాయణ అక్కవంక తిరిగి పెక్కిరిస్తూ.

"ఒరే! బోనూ! నువ్వన్నా వెళ్ళరా! నాయనమ్మకి దాహం వేయటంలేదురా!"

"నేనుగానులే! పోనీ నువ్వే వెళ్ళగాదా" అన్నాడుబోను.

"నేనువెళ్తే అమ్మకింతుందిగదరా! చూడు ఇంకెంతలాచి ఉందో! నీళ్ళుతో దాలి, అంట్లుతోమాలి. మనం తొందరగా అన్నం వండుకు తిన వద్దురా! నీకు ఆకలవటంలేదా!" అంది శాంత తమ్ముడివంక ప్రార్థనా పూర్వకంగా చూస్తూ.

"ఒరే బోనూ! నారాయణా! మంచినీళ్ళు గా! మంచినీళ్ళు. గొంతుక ఎండిపోతోంది గా. ఒరే బోనూ! నారాయణా! కానిని తెచ్చిపెట్టండి గా! నా జబ్బు నయమయ్యాక మీకు కానీ ఇస్తా నుగా. గోలీలు కొనుక్కుందురు కాని" అంటూ గొణుగుతోంది ముసలమ్మ "పోనీ నువ్వయినా వెళ్ళి రాకేపిల్లా! నాయనమ్మ మంచినీళ్ళు, మంచినీళ్ళు అని అరుస్తూంటే వినిపించటంలేదటే!"

"అమ్మ నన్న పాచి ఊడవకుండా కదిలితే తంతాంది నాయనమ్మో! ఇంట్లోకివెళ్తే కొట్టుండేమో!" అంది పిల్ల

"నేను చెప్తానుగా వెళ్ళిరావే తొందరగా తెచ్చిపెట్టు" శాంత అటుఇటు చూసింది చీపురుకట్ట అక్కడ దిగవిడచి, అడుగులో అడుగు వేసుకొంటూ అయిష్టంగా వెళ్ళింది ఇంటి ద్వారం దగ్గరకెళ్ళేసరికి రంగమ్మ ఎదురువచ్చింది. ఎడంచేత్తో కాలు బరబరా గోకుతోంది. కుడిచేత్తో కుడికన్ను చురచుర నలుపుతోంది. ఖుట్టుముడి ఊడిపోతోంది. శాంతను చూడగానే "ఎక్కడికే ఊరవతుండ ఇటు తన్తున్నావు" అంది కోపంగా, చికాకుగా. అమ్మను చూడగానే శాంత నిలబడిపోయింది "నాయనమ్మో... మళ్ళీ..." అంటూనట్టు తోంది. "ఏమిటే! నాయనమ్మ ఏమిటే! నీళ్ళు పాచి ఊడవమని చెప్తే ఊడవకుండ ఏమిటీ తిరుగుడు? ఏది చూపించు. ఆకాస్తేనా ఊడ్చింది. అదేనా అంట! గంటసేపయిందే నీకు చెప్పి, ఇంక అంట్లు తోమేదెప్పుడు చెప్పు! ఒప్పజేయి!" అంటూ చికాకు ఆపుకోలేక శాంత పిఱుదుమీద ఒక గుద్దు గుద్దింది. శాంత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. కళ్ళు పైకెత్తి జాలిగా అమ్మవంక చూచింది. ఆ చూపులతో రంగమ్మ మరీ రెచ్చిపోయింది. "మొద్దా! అలా నిలబడ్డావేమె! అలా చూస్తావేం పిచ్చి చూపులు" అంటూ రెండు గుద్దులు గుద్దింది. "వెళ్లు, వెళ్లు, పాచి ఊడుపు, వెళ్ళవే. మొద్దా!" అని పెట్టింది శాంత ఏడుస్తూ వెళ్ళిపోయింది.

"అబ్బబ్బ! మన సంసారంలో కానే పు కూర్చుందామంటే తీరి చస్తుందీ! ఛీ! వెధవ బ్రతుకు. ఈ బ్రతుకు బ్రతికేకా ఒకటే చచ్చినా ఒకటే. ఎందుకు బ్రతికి సుఖం, సంతోషం, అంటుకోకపోయాక. ఇవి మట్టుకు ఇది, పదేళ్ళు సరిగా లేవు. చెప్పినట్టు వింటుందీ! అయ్యొయ్యో! ఏం సంసారమమ్మా!" అంటూ చికాకుగా దొడ్లోకి వెళ్ళింది. "ఏమిటే అమ్మాయి, కేకలేస్తున్నావు" అంది సత్తెమ్మ. తీసిలో రంగమ్మకు గద్గదయిన తల్లిని, భార్యను, నల్గురు సంతానాన్ని తన చేతులలో పెట్టి పోయాడు. పిల్ళందర్ని తను సరిగా పోషించగల్గుతున్నాడా!

ఆ రోజులలో తన బావ పడే బాధ తనొక్కణ్ణే అర్థం చేసుకుని కలిగేవాడు. తల్లి, భార్య, నల్గురు పిల్లలు, తను - ఇంతమందిని పోషించలేక ఎంతో బాధపడేవాడు. బావ సహించి, దానిలోనే మిగిల్చితనను చదివించేవాడు. తను ఉండటం భారమని ఎన్నడూ అనుకోనేవాడు గాడు. ఎంతో ఓర్పువుండేది. ఆ ఓర్పే ఆయనను అనేకకష్టాలనుండి రక్షించేది. పల్లెటూరి పేదలకు ఉన్నపొలంతో ఆలవడుతుంది ఓర్పు. సుఖము, సంతోషము అంటే ఏమిటో ఎఱుగని, ఈ నిరుపేదలు శాస్త్ర ప్రశాంతంగా, నిండు కుండలా జీవించ గల్గుతున్నారంటే-దానికి కారణం వాళ్ళ ఓర్పే! ఈ ఓర్పులేని వారి జీవితం - నిరుపేదల జీవితం దుఃఖకరమై కల్లోలితమైపోతుంది. ఈ పేదలు తమ జీవితంలో కోరదగింది మేడలు మిద్దెలు కాదు - పరమాన్న భోజనం కాదు-ప్రశాంత జీవితం. ఆ ప్రశాంతతే జీవితంలో సుఖాన్ని, సంతోషాన్ని చూపించగల్గుతుంది.

కాని తన బావకు ఎంత ఓర్పు వున్నా జీవితంలో ప్రశాంతత ఉండేది కాదు. ముప్పై ఏళ్ళు లేని తనకు నల్గురు బిడ్డలు, ఇంకా బిడ్డలు పుడ్తారు. నలుగురనే పోషించలేక పోతున్న తను గంపెడు పిల్లల నెలా పోషించాలి. ఈ భావం తన బావ జీవితంలోని ప్రశాంతతను ఎగురగొట్టింది.

ఒకరోజున రంగయ్య మామూలుగ పనికి వెళ్ళాడు. దాదాపు పది గంటలవేళ, తోటికూలీలు రంగయ్య నొక బండిమీద తెచ్చి ఇంట్లో వదలి పోయారు. విరేచనాలు, కక్కులు అపరిమితంగా ఉన్నవని, ఆలెమాస్తే కలరాలాగ ఉందని అన్నాడు ఒక కూలీ. అదిమట్టుకు కలరాకావచ్చు కాకపోవచ్చు, రంగయ్యయాత్రం రెండుగంటల్లో చనిపోయాడు. చనిపోయేప్పుడు తను మంచందగ్గర ఉన్నాడు బావకళ్ళు దీనంగా తన వంక, పిల్లలవంక, భార్యవంక చూస్తూంటే ఆకళ్ళ తనకు ఏడ్పు ఆగిందికాదు

ఈ సంవత్సరం నుంచీ తను చదువుమాని, తన అక్క కుటుంబం కోసం కష్టపడుతున్నాడు. బావ నిత్యం అసంతృప్తి, చికాకు, విసుగు-మొదలైనవన్నీ తిప్పుటలేదు.

కూర్చుని ఆలోచిస్తున్న రామారావుకు కన్పించింది - పెద్ద మేనల్లుడు వాసు ఆర్తనాదం. రామారావు గబగబా పరిగెత్తాడు. రంగమ్మ ఉగ్రోషతో, కోపంతో వాణ్ణి పట్టుకు బాదుతోంది. "అతిమిటక్కా! వదులు! కోపం వస్తే మాత్రం అంత ఇదా!" అంటు వేడిలించాడు వాసు తల చిల్లుబడి రక్తం రుతోంది. రామారావు వాడితిల పట్టుకొని అక్కడ కంకి వేదనగా, కోపంగా చూశాడు.

"చస్తే చావనీ! తీసిపోతే అంత నష్టమా! లాంతరు వెలిగించరా అంటే లైటు బ్రద్దలకొట్టాడూ? అంత నిర్లక్ష్యమా! అంట!" రంగమ్మ తన్నితాను మర్చిపోయి వాగుతోంది.

"అక్కా! తప్పటు పోయిందని కోపం వచ్చింది నీకు. వీడి ప్రాణం పోతే ఏంచేసేదానివి వాడు లాంతరు పగులకొట్టాడు. నీవు వీడి తల పగుల కొట్టావు ఆలోచించు! నిజంగా వీడి ప్రాణం పోతే నువ్వెంత ఆక్రోశించవలసివచ్చేదీనుడు."

రంగమ్మ ఏడవటం మొదలు పెట్టింది. "అయ్యో! నా కడుపు కాల! నా చేతులు విరుగ! నీ సంతా పాపిష్టిదాన్నే! అనాథ్యయంగా బిడ్డను చంపుకొనే దాన్నే!" అంటూ ఏడవటం మొదలు పెట్టింది చిన్న పిల్లలు మాగ్గురు బిక్క మొగాలతో నిశ్చేష్టులై నిలబడ్డారు. "అక్కా! ఊరుకో! నీకిన్నోళ్లు వచ్చినా కోపం వచ్చినా, దుఃఖం వచ్చినా నిగ్రహించుకోలేవు నీకు నిజంబడ్డే కోపం వీడిమీద వాడు-మనదారిద్ర్యం మీద. మన దారిద్ర్యం కోపతాపాలతోపోదు. ఈ స్థితిలో సుఖంగా బ్రతకటం నీబోటి వాళ్ళకి తెలియదు. సైగా కోపతాపాలతో, విసుగుతో చికాకుతో, జీవితాన్ని ఇంకా దుర్భరంగా చేసుకుంటారు. ఊరుకో! నువ్విప్పుడు ఏడిస్తే తప్పే ఫలితం ఏమీ లేదు

రంగమ్మ ఇంకా మౌనంగా, వెక్కి, వెక్కి ఏడుస్తూనే వుంది.

ఉత్తర కొరియానుంచి కొండవద్దకు చైనా వలంటీర్ల ఉపసంహరణ ప్రారంభమైనదని పెకింగ్ రేడియో ప్రకటించింది.

భారతీయ నృత్యకళ

— వివిధ సాంప్రదాయాలు

మానవుని మనో విశ్వాసములే కళలుగా రూపొందినవి. ఈ కళలు అసంఖ్యాకములు. ఇందు బహుముఖములై లావణ్యవంతమైన కళలు లలితకళలుగా పిలువబడుచున్నవి. — సంగీతము, నృత్యము, కవిత్వము, చిత్రలేఖనము, శిల్పము మిక్కిలి విశిష్టత పొందియున్నవి. ఈ కళలు కాలమానదేశపరిస్థితులకనుగుణంగా రసానందభరితులగు నర్తకులు నృత్యమాడుదురు. పాత్రల అలంకరణ మిక్కిలి సుందరమై కన్నుల పండుగ చేయును. కొన్ని తీవ్ర గతి తాళ ప్రదర్శనమునకు మృదంగ వాయిద్యగాండ్రు నృత్యకారులతో కలసి కన్నులు మిరిమిట్లు గొలుపునట్లు నృత్య మాడుదురు.

'కంబ్రేబ' యను నృత్యమొకటి కలదు. ఇందు 'కంబ' యను బీద బాలుడు 'తైబ' యను రాకుమార్తెను ప్రేమించును. వీరి ఇరువురి ప్రణయ

నాట్యాచార్య

కోరాడ నరసింహారావు

వర్ణనము చేయుట యీ నృత్య విశేషము దీనినే శివపార్వతినృత్యముగా వర్తింపచేయుదురు శివుడుఆదిభిక్షువు. పార్వతి పర్వతరాజుకుమార్తె. శివుడు తపస్సు కుమార్తె. ఈ ఆదిభిక్షువుని గిరిజ ప్రేమించి వివాహము చేసుకొనును. వీరి ప్రేమవర్ణన లాస్య, తాండవపద్ధతిని మణిపురిన రసములు ప్రదర్శింతురు. ఈ నాట్యములు మణిపురి నృత్య సాంప్రదాయమునకు పన్ని తెచ్చుచున్నవి.

మణిపురి నృత్యము మిక్కిలి కొనియాడ బడుటకు కారణం రవీంద్రుని కృషిఫలితమే. మణిపురి నృత్య పొందర్యోపాసనకు ముగ్ధులై శాంతి నికేతన్‌యందు ఆచార్య పేరు మోసిన ఏన్పాటుచేసిరి నవకుమారి యందు మిక్కిలి ప్రజ్ఞకలవారు. చిత్రకారుడగు సందలాల్ బోసుగారి కుమార్తె గౌరి మణిపురి నృత్యమును బర్మా, మలయా, సింహళములందు

ముండ్ల బాట

ముండ్లబాటనయి వయసమ్మును సాగించెడు నేస్తం!
పూలతోట రాదటంచు
పొందవలదు నైరాశ్యం
సత్ప్రభాన కంటకాలు
సంతత ముండుట తథ్యం,
సత్పథగామి కవశ్యం
శాశ్వత విజయం లభ్యం

వనియందేకాని, లేదు
ఫలములందు అధికారం;
నిష్కామత స్వీయధర్మ
నిర్వహణం విధ్యుక్తం

సహచరులు సుదూరమ్మున
సాగిపోవుచున్న వారు;
రోషమ్మున స్పర్థతో పు
రోగమింపు మీర్ష్యవడక

ప్రస్తుతకృతి విస్మరణము
పతనమునకు కారణమ్ము;
రుచ్యా ప్రస్తుత విషయా
లోచనమ్ము బలహీనత

బాధపడకు గతముగూర్చి
భావి నుజ్జ్వలము సల్పుము
'వ్యర్థుడ'నిన వారలే 'స
మర్థుడ'వని సంస్తుతింత్రు

బల నిదర్శనమ్ము లేని
వైరాగ్యం అపహాస్యం;
ఆత్మహత్యనే మించిన
అఘము విశ్వమున మృగ్యం

కాయమ్మును సార్థకమ్ము
గావించుట కర్తవ్యం;
కష్టమ్ముల ఎదిరించుచు
గమియించుట సార్థక్యం

ముండ్లబాటనయి వయసమ్మును సాగించెడు నేస్తం!
పూలతోట రాదటంచు
పొందవలదు నైరాశ్యం.

—రసగ్రాహి.

నిత్యలాంధ్ర

వ్యాప్తము చేసినది. అంబసింగు, బిపిన్ దీనిప్రచారమునకు తోడ్పడిరి.

కథక్ నృత్యము

రత్నగర్భ యగు భరతఖండము క్రీస్తుశకము 150 సంవత్సరంనుండి విదేశీయులయొక్క దాడులకు లోనైనది. యవనులు, పార్సీకులు, గ్రీకులు, మహమ్మదీయులు రాజ్యస్థాపన చేసిరి వీరితోపాటు వీరియొక్క మాతృనాగరికత, సంస్కృతి యిచ్చటి స్థానిక నాగరికత, సంస్కృతులతో కాలక్రమేణ మేళవించి నూతన కళగా రూపొందినది. ఇట్టిఫలితము ఉత్తర భారతదేశమున అన్నిరంగములందు కనబడినది. వీటిలో కథక్ నృత్య సాంప్రదాయము మహమ్మదీయుల ఆలన పాలన పురోగమించి వారిని సంతుష్టాంతరంగులుగా చేసి బహుముఖ వ్యాప్తము చెందినది. నూటొక్క తాళగతుల నతి సుందరముగ శీఘ్రముగ ప్రదర్శించి మోగల దర్బారుల నత్యానంద సుధా మధుర సాగరడోళికలలో తేలియాడించినది కథక్.

ఈ నృత్యము శిథిలము కాకుండ బ్రిందాదిన్, కల్కాప్రసాద్ యను పండితు లిరువురు సంస్కరించిరి. కల్కా ప్రసాదునకు అచ్ఛానంద్, లచ్ఛూమహారాజ్, శంభు మహారాజు యను ముగ్గురు కుమారులు వీరి పవిత్ర సాంప్రదాయమును కాపాడుచు మిక్కిలి వ్యాప్తిలోనికి తెచ్చిరి.

దీనిలో నృత్తమున కెక్కువ ప్రాధాన్యత కలదు దీని ననుసరించి కథక్ నృత్యమును తేలికగా గుర్తింపవచ్చును ఇది తోరాహ్ - మిక్కిలి యడుగులుగల భాగము, కద - మిక్కిల తక్కువగ యుండు హస్త విన్యాసభాగము, యను రెండు భాగములు "తోరాహ్" ప్రదర్శనమెంత శీఘ్రముగా యుండునో నర్తకుడంతకు నేర్పరియనిభావింపవలయును తాళం ననుసరించి కూర్చిన జతి తోరాహ్ అనిపిలువబడును ఒకొక్కదానియందు నృత్యమువకనువగు కొన్ని తాళగతులు వుండును. దీనిని "ఫరాన్"ను పిలిచెదరు ఈఫరాన్‌యందు మూడువిధములగు స్థాయిలు—, విలంబిత (ప్రథమస్థాయి) మధ్య (ద్వితీయ కాలము) దృత (తైకాలంస్థాయి) గా పిలిచెదరు. ఈ మూడు స్థాయీ భేదముపై నృత్తమంతయు ఆధారపడి యున్నది. ఈతాళగతులను పలికించుటకు 'తబల' అవసరము 'తోరాహ్, ఫరాన్' సమ్మేళనమే కథక్ నృత్యమనవచ్చును

రెండవది గద. తక్కువహస్తముల యొక్క అనగా పదనాలుండుమాత్రం వినియోగింపబడును. వీటి ద్వారా భావమును వ్యక్తంచేయుదురు. కథక్ నృత్యితంతయు పూర్తిగా తాళగతులపై ఆధారపడి యున్నది. "తబల" దీనికి ప్రాణము. కదం త్రొక్కినట్లు నర్తకులు వివిధ తాళప్రదర్శనము చేసి చూపరులను ఆశ్చర్య చకితులుగా చేయుదురు.

మొగలాయి పాడుపాలడొక్కు కేళీవిలాసముగా రూపొందిన కథక్ నృత్యమును నవీన భారతదేశమున మేనక, దమయంతి జోషి, కుమారిని, సాధనాబోసు, సీతారా, సంధ్య, సోవిక్రిష్ణ మిక్కిలి ప్రచారములోనికి తీసుకొనివచ్చిరి.

భరతనాట్యము

దక్షిణ భారతదేశమున చోళ పాండ్య సామ్రాజ్యాలు చరిత్ర ప్రసిద్ధములైనవి. కళలకు ఆటపట్టు వుంటు.

చోళ, చాళుక్య సామ్రాజ్యములు రెండును ఆదినుండి తుదివరకు సఖ్యతతోడను, బంధుత్వముతోడను మధ్య మధ్య కొన్ని భేదాభిప్రాయాలున్నప్పటికిని-మేలగుటచేపరస్పరసంస్కృతి విస్తరణ, కళాపోషణ, ఆదరణ జరుగుటచేత తమిళ దేశమున మహత్తరమైన లలితకళలు విరాజిల్లినవి శైవ, వైష్ణవ సిద్ధాంతములను రాజులు పాటించుటచే వాటి ప్రచారమునకై కళలన్నియు సాధనలై నేటికి ఆబాల గోపాలమునకు వెన్నతో పెట్టిన విద్యగానున్నవి ప్రజలను హత్తుకుపోయినవి.

వీటిలో భరతనాట్య మొకటి దీనినే తంజావూరు నృత్య మందురు భావ, రాగ, తాళములకలయిక భరతనాట్యము. పురాతనమైన యీ కళ కాలమాన దేశ పరిస్థితుల ననుసరించి వివిధ పరిణామములు చెందుచు పుత్తడి శాస్త్ర పద్ధతిని విరాజిల్లుచున్న భరతనాట్యము యొక్క జన్మస్థానము సాంప్రదాయమునుబట్టి, చరిత్ర ఆధారములబట్టి, ఆంధ్రదేశమని చెప్పవచ్చును. నిర్బంధమైన నూత్రములతోను శాస్త్రముతో అభ్యసించబడుచున్న భరతనాట్యమునకు తంజావూరు సాంప్రదాయ మనిపిలిచెదరు.

తంజావూరు నృత్యము సంస్కరించి చక్కని శాస్త్రపద్ధతిని పంచనల్లూరు నాట్య వేత్తలు ఏర్పరిచిరి. పొన్నయ్య, చిన్నయ్య, వడివేలు శివానందులు సోదరులు. వీరు 18 వ శతాబ్దములో కలరు. వీరి కృషియే యీ సాంప్రదాయమును చక్కని శాస్త్ర పద్ధతిలో యినుడింపచేసినది.

వడివేలు సంగీత నాట్యవేత్త. కర్ణాటక సంగీతమందు ఫిడేలు యను వాయిద్యమును ప్రవేశపెట్టిరి. దీనికి పూర్వము కర్ణాటక సంగీతమున ఫిడేలు వాయిద్యము లేదు. ఇటీవల పరమపదించిన మీనాక్షి సుందరం పిళ్ళై వీరిసంతతిలోనివారు.

తంజావూరు భరత నాట్యమును ఐదు భాగములుగా ప్రదర్శింతురు. అవి —

అలరిప్పు

అలరిప్పు యను నృత్యముతో యీ సాంప్రదాయము ప్రారంభింపవలయును. అలరిప్పు లేక అలరిప్పు అనగా నర్తకులు నృత్యపీఠము పైకి వచ్చి తమ అవయవమును లన్నియు పుష్పమువలె వికసించి అలరియున్నవని చెప్పును జరుగబోవు ప్రదర్శనము చాకచక్యముతో నడుపగలను అని దీని భావము. ఇందు గ్రీవ, భృకుటి, దృష్టి, హస్త ప్రచారమను వివిధగతి మార్పులతో మూడు కాలములలో తాళప్రదర్శనము చేయుచు నృత్త మాడుదురు,

జతి స్వరము

ఇందు జతులు (తాళ శబ్దములు) స్వరములతో కలిపి నృత్తమాడబడును. అంగికాభినయము చక్కగా ప్రదర్శిత మగును. త్రిశ్ర, చతురశ్ర, ఖండ, మిశ్ర, సంకీర్ణగతులు జతులతో కూర్చబడి నర్తకుల యొక్క ప్రజ్ఞను ప్రదర్శనములో వ్యక్తము చేయును.

శబ్దము

ఇందు నృత్తము తక్కువగను అంగికాభినయ మెక్కువగ నుండును. భక్తితో కూడిన శృంగార రసము అభినయింపబడును. వివిధ భావములను అంగప్రదర్శనముతో శబ్దనృత్య మాడబడును.

వర్ణము

కాన పద వర్ణములని రెండుభాగములు. ఇవి స్వరములలో పల్లవి, అనుపల్లవి, మాత్రాయి స్వరము మరియు సాహిత్యచరణము కలిపి చిరర చిట్ట స్వరములలో అంతమగును. ఇవి నృత్యమాడుటకు చక్కగా యుండును యిందు మోహన, తోడి, శంకరాభరణము, నవరాగమాలిక వర్ణములు ప్రసిద్ధములైనవి.

మరియు త్యాగయ్య కీర్తనలు, ఆరుణాచలకవి గీతములుగూడ అభినయింతురు.

తిల్లాన

తంజావూరు నృత్యము "తిల్లాన" ప్రదర్శనముతో పూర్తియగును. ఇవి హిందూస్తానిపాటకుల "తరనాలు"గా పాడుదురు. కాని దక్షిణాదిన యివి మార్పుచెంది తిల్లానలయినవి. తిల్లానయందు జతియొక్క నడకను రాగములో పాడి ముక్తాయి అయినతరువాత స్వరము పల్కి భగవత్ వర్ణనతో కూడియున్న సాహిత్యము పాడి తీర్మానము యిత్తురు. కాన యిందు నృత్తి, నృత్యములు సమపాలలో నడచును. తంజావూరు భరతనాట్యము అలరింపుతో ప్రారంభమై తిల్లానతో ముగియును. ఇది యీ సాంప్రదాయక్రమము—ఈ నృత్య సాంప్రదాయమునకు ఫిడేలు, తంబుర, మృదంగము, గాత్రము ముఖ్యమైన వాయిద్యములు.

భావ, రాగ, తాళ సమన్వయమై భరతముని విరచితమై పొన్నయ్య, చెన్నయ్యలచే సంస్కరింపబడి క్రమశిక్షణ పద్ధతిలో విలసిల్లుచున్న భరతనాట్యము తంజావూరు నృత్య సాంప్రదాయము. నేడు దీనియందు రాంగోపాల్, రామయ్యపిళ్ళై, చొక్క లింగంపిళ్ళై, దండాయుధపాణి, రుక్మిణి ఆరండేలు, గౌరి, బాలసరస్వతి, కమలాలక్ష్మణ్, లలిత, పద్మిని, వైజయంతిమాల మొదలగు నర్తకీ నర్తకులు మిక్కిలి నైపుణ్యము సాధించి వివిధ దేశములలో బహుళ ప్రచారము చేయుచు కళాసేవ చేయుచున్నారు.

కూచిపూడి నాట్యము

ఆంధ్ర నృత్య సాంప్రదాయము కూచిపూడి నాట్యము, మహత్తరమైన చరిత్రకలిగి ఆంధ్రసంస్కృతిని అచంద్ర తారకముగా చేయుచున్నది. ఆంధ్ర చక్రవర్తుల శాతవాహనులచే పోషింపబడి, కాకతీయులచే ఆదరింపబడి, విజయనగరాధి పతులకు ప్రియతమ చెలికత్తె అయి, చాళుక్యుల చేతను, రెడ్డిరాజులచేతను ఆదరింపబడి ఆంధ్ర ఆబాల గోపాలమును హత్తుకునిపోయి దక్షిణాది నృత్యమునకు మాతృక అయినది కూచిపూడి నాట్యము.

వైష్ణవ, శైవమత సిద్ధాంతములను వ్యక్తీకరించు కథలను నృత్యములుగా ప్రదర్శించి ప్రచారసాధన అయినది. రాజకీయ, ఆర్థికదుస్థితి ప్రజలి నవస్థకు ప్రజలలో చైతన్యం కలిగించుటకు పగటి వేషములుగా తయారైనవి.

17 వ శతాబ్దమున సిద్ధేంద్ర యోగీంద్రులచే భామా కలాపమను నృత్యనాటకం బహుళతేరినది. దీని ననుసరించి యక్షగానములు జన్మించి మిక్కిలి ప్రచారమై కూచిపూడి నాట్యము యక్షగానములే యనుపట్లు వికసించినవి. క్షేత్రయ్య పదములు, నారాయణ తీర్థుని తరంగములు, జయదేవుని అష్టపదులు, గొల్ల కలాపం, త్యాగయ్య కీర్తనలు, అధ్యాత్మ రామాయణ కీర్తనలు, శబ్దములు యీ నాట్య పరిణామ దశలలో కలసి యిందు తీపైన కూచిపూడి నాట్యముగా మారినవి.

భరతముని భరత శాస్త్రము, శార్వాలిరాగ చూడామణి, సంగీత రత్నాకరము దీనికి సంబంధించిన గ్రంథములు. ఇవిగాక యనేక చిన్న గ్రంథములు గలవు. సమ్యుత అసమ్యుత ముద్రలు, గ్రీవ, భృకుటి, దృష్టి భేదములు, 108 కరవిన్యాసములు, గతి, చారి, స్థానక, అంగహార భేదములు, సప్త తాళములు వాటియొక్క ఐదు జాతులు కూచిపూడి నాట్యమునకు పంచప్రాణములు.

ఆంధ్రనాట్య విశ్వవిద్యాలయము కూచిపూడి కృష్ణాజిల్లా, దివి తాలూకాలో ప్రాచీన కుచేల పురము. ఇదియే కూచిపూడి. నేడు ఆర్థిక దుస్థితితో బాధపడు చున్నది. కూచిపూడి నాట్యములో నేడు జీవించియున్న ప్రఖ్యాత నర్తకులు చింతా కృష్ణమూర్తి, వేదాంతం రాఘవయ్య, వెంపటి సత్యం, వేదాంతం పూర్ణతేజం, పసుమర్తి కృష్ణమూర్తి, వేణుగోపాలశర్మ, తాండవ కృష్ణ, సి. హెచ్. వి. ఆర్. ఆచార్యులు, నటరాజ రామకృష్ణ ప్రఖ్యాత ఆంధ్ర నృత్య ప్రవీణకులు. కుమారి శాంచన కుమారి, కుమారి విజయలక్ష్మి, సుమతి, క్రిష్ణ కుమారి, రాజేశ్వరి, కోరాడ సిద్ధహస్తులైనఆంధ్ర నర్తకీ నర్తకులు.

కూచిపూడి నాట్యకళ పునరోద్ధరణకు ప్రఖ్యాత ఆంధ్ర నటకులు శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారి అవిరామ కృషిమిక్కిలి శ్లాఘనీయమైనది. కేంద్ర సంగీత నాటక అకాడమివారితో సంప్రతింపులు జరిపి ఆంధ్రదేశములో కూచిపూడి నాట్యమునకు ఒక "కళాక్షేత్రము" స్థాపించి దానికివలయు ప్రభుత్వ గ్రాంటు సంపాదించి కూచిపూడి నందు, ఏలూరునందు తత్ కళాక్షేత్రములు నడుపుచున్నారు. కూచిపూడి నృత్యములో సిద్ధహస్తులైన వారిని నాట్యోపాధ్యాయులగ, సంగీత, మృదంగ విద్వాంసులను అధ్యాపకులుగా ఏర్పరచిరి. అందరకు ఉచితముగా నాట్యకళను తగు శాస్త్రరీతిలో అందించు చున్నారు. నేడు సుమారు వందమంది విద్యార్థులు నాట్య, సంగీత, మృదంగములు విద్యను అభ్యసించు చున్నారు.

(మిగతా 4 వ పేజీలో)